www.aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
Adikavi Nannaya University
9701293231

For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

గౌరవ సంపాదకులు
ఆచార్య కె.పద్మరాజు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు
డా.తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ

పువ్వల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 3 | సంచిక : 38 | 19-06-2023 | పుటలు : 4


## నన్నయలో రీజనల్ క్లస్టర్ ఆఫ్

# గోదావరి డిస్ట్రిక్ట్ గేమ్స్



**13.06.23 (మీడియాసెల్)**

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా ప్రణాళిక బోర్డు ఇంటర్-ఇన్స్టిట్యూషనల్ సహకారంతో రీజనల్ క్లస్టర్ ఆఫ్ గోదావరి డిస్ట్రిక్ట్స్-గేమ్స్ ను నిర్వహిస్తున్నామని నన్నయ వీసీ ఆచార్య కె పద్మరాజు తెలిపారు. యూనివర్సిటీలో మంగళవారం దీనికి సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించి వివరాలను తెలియజేశారు. ఈనెల 23,24వ తేదీలలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో రీజనల్ క్లస్టర్ ఆఫ్ గోదావరి డిస్ట్రిక్ట్స్ - గేమ్స్ ను నిర్వహిస్తున్నామని అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ, జేఎన్టీయూకే, డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ, ఎన్ఐటి తాడేపల్లిగూడెం లు క్లస్టర్ గా ఏర్పడి అనేక కార్యక్రమాలు చేపట్టామని, దీనిలో భాగంగా రీజినల్ క్లస్టర్ ఆఫ్ గోదావరి డిస్ట్రిక్ట్స్- గేమ్స్ నిర్వహిస్తున్నామన్నారు. బాస్కెట్ బాల్, వాలీబాల్, కబడ్డీ, చదరంగం , వంటి పోటీలు జరుగుతాయన్నారు. గోదావరి జిల్లాల ప్రాంతీయ క్లస్టర్ - ఆటల పోటీలలో పురుషులు మరియు మహిళలు విశ్వవిద్యాలయం నుండి జట్టులుగా పాల్గొనవచ్చునని చెప్పారు. అర్హత ఆసక్తి గల ఈనెల 20వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్ సైట్ www.aknu.edu.in లేదా 9440212188 నెంబర్ ను సంప్రదించాలని అన్నారు. ఈ పోటీలను ఆచార్య కె. హేమచంద్రారెడ్డి చైర్మన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, ప్రొఫెసర్ జి.వి.ఆర్. ప్రసాద రాజు వైస్ ఛాన్సలర్, జేఎన్టీయూ కాకినాడ, ప్రొఫెసర్ ప్రమోద్ ఎం. పదోలే డైరెక్టర్ ఇన్‌చార్జ్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఆంధ్రప్రదేశ్, డాక్టర్ తోలేటి జానకిరామ్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ తాడేపల్లిగూడెం వారితో సంయుక్తంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ క్లస్టర్ కోఆర్డినేటర్ ఆచార్య కె.రమణేశ్వరి, ప్రిన్సిపాల్ డా.కె.సుబ్బారావు, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా.బి.రామ్ గోపాల్, అధ్యాపకులు డా.వి.వి.ఎం.యు.ఫణీంద్ర, డా.ఎం.వి.ఎస్.ఎస్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.




## ఉపకులపతి ఉవాచ

### వ్యక్తిత్వ నిర్మాణం




**విద్యార్థులారా!**

జీవిత గతిని మార్చేశక్తి పుస్తకాలకుంది. పుస్తకాలు విజ్ఞానాన్నివ్వటమే కాదు మనిషి ప్రవర్తనను మార్చి వ్యక్తిత్వాన్నే తీర్చిదిద్దుతాయి. మనని మనం ఉన్నతంగా మలచుకోవటానికి తోడ్పడుతాయి. మనం చూడని ఎన్నో కొత్త విషయాల్ని పరిచయం చేస్తాయి. ప్రతి విషయాన్ని విశ్లేషణాత్మకంగా ఆలోచించి సరైన నిర్ణయం తీసుకునే శక్తిని పెంచుతాయి. సరికొత్త దృక్పథాన్ని అందిస్తాయి. చదివే అలవాటు ఒత్తిడిని కూడా తగ్గించగలదని పరిశోధనలు తెలిపాయి.

పుస్తక పఠనం మెదడుకి మంచి వ్యాయామం. జ్ఞాపకశక్తిని, ఏకాగ్రతను పెంచుతుంది. భాష మీద పట్టు ఏర్పడుతుంది. పుస్తకం ఆనందాన్నిస్తుంది. అలవాట్లను మారుస్తుంది. మంచి స్నేహితుడిగా జీవితానికి మార్గనిర్దేశం చేస్తుంది. తరాలమధ్య వారధిగా నిలుస్తుంది. మన వ్యక్తిత్వాన్ని సమున్నతంగా నిర్మించుకోవటానికి దోహదపడుతుంది. గ్రంథాలయ వనరుల్ని సద్వినియోగం చేసుకోండి. విస్తృత అధ్యయనం ద్వారా మీరు విజేతలు కావాలన్నదే నా ఆకాంక్ష!

ఆచార్య కె.పద్మరాజు


## నాన్న ఒక అమృతం!




నాన్న ఓ బ్రహ్మ
నా జన్మకు కారణమవుతూ!
నాన్న ఓ స్నేహితుడు
చిన్ననాటి నుంచి నాతో
ఆడుకుంటూ!
నాన్న ఓ నిచ్చెన
నా ఎదుగుదలకు
కారణమవుతూ!
నాన్న ఓ గురువు
నాకు జీవిత పాఠాలు
బోధిస్తూ!
నాన్న ఓ మార్గదర్శకుడు
నా భవిష్యత్తుకు బాటలు వేస్తూ!
నాన్న ఓ రక్షకుడు
నన్ను కంటికి రెప్పలా కాపాడుతూ!
నాన్న ఓ మంచి పుస్తకం
నన్ను నేను సరిదిద్దుకుంటూ ముందుకు సాగడానికి!
నా ప్రతి గెలుపు,ఓటమిలో నేనున్నానంటూ ధైర్యాన్ని నింపే నాన్న....
నువ్వు నాకు అమృతం కన్నా మిన్న

- బిఎస్కే

## జూన్ 21
## అంతర్జాతీయ యోగా దినోత్సవం





శరీర పుష్టికి,మానసిక
ప్రశాంతతకు, బుద్ధి
వికాసానికి,
ఆత్మానందానికి ఒక్క
మాటలో చెప్పాలంటే
మనిషి సర్వాంగీణ
వికాసానికి "యోగ"
అత్యవసరం!!

**శుభాకాంక్షలతో....**

నన్నయవాణి

## మ్యూజిక్ డే

స్వర రాగ యుతమైన
సంగీతంకూడా యోగమే!
రాళ్లరగించే గాంధర్వం-
రోగాల్ని తగ్గించే 'మ్యూజిక్
థెరపీ' ముఖకండరాలకి
యోగాభ్యాసమే!
మానస యోగాల్లో
ఆహ్లాదంకలిగించే
ఆపాతమధురకళ-
సంగీతయోగం!




**జూన్ 21 సంగీత దినమహోత్సవం!**

"Music is divine- whether Western or Indian"

# సంపాదకీయం




## యోగ పతంజలికి భాష్య ప్రణామం!!

పతంజలి మహర్షి కాదు యోగర్షి! ఆయన అందించిన యోగ సూత్రాలు మానవజాతికి వరాలు. మహారణ్యాల్లో, హిమాలయాల్లో తపస్సు చేసుకునే ఋషులు శరీర దార్యం కోసం అనేక ఆసనాల్ని రూపొందించుకున్నారు. వాటినన్నిటినీ పోగుచేసి తర్వాతి తరాలకోసం ఒక శాస్త్రప్రతిని, ప్రతిపత్తిని కలిగించిన ఘనత పతంజలిదే. ఆయన దృష్టిలో యోగ విద్య కేవలం వ్యాయామం మాత్రమే కాదు. ఆధ్యాత్మిక జీవనశైలిలో ఒక భాగం కూడా. ఆయన మనకందించిన యోగ సూత్రాలు నేటికీ ఆచరణీయాలే.

పతంజలిమహర్షి యోగవిద్యతోపాటు పాణినీయవ్యాకరణానికి మహా భాష్యం కూడలోకానికి అందించారు.

శరీరంలోని అనారోగ్యాల్నీ, మనసులోని జాడ్యాల్నీ తొలగించుకుని పసిపాపలాంటి నవ్వుతో హాయిగా బ్రతికే మార్గమే యోగా! శరీరం నుంచి వ్యాధులను తొలగించాక, జీవనశైలిలోని రుగ్మతల్ని తరిమేశాక, మానసిక దౌర్భాగ్యాన్ని వదిలించుకున్నాక శరీరం ఎంత హాయిగా ఉందో మనసు కూడా అంతే హాయిగా ఉంచుకొని బ్రతికితే అదే నిజమైన మనిషి జీవితం. అటువంటి జీవితాన్ని ప్రసాదించిన ప్రక్రియ యోగా!

పద్మాసనం,సుఖాసనం బుద్ధిగా కూర్చోబెట్టే నియమాలు. ఆసనాలన్నీ శరీరం మీద నియంత్రణ సాధించటానికి ఉద్దేశించినవే. ఒంట్లో తిష్ఠ వేసిన రోగాల్ని తరిమేసేవే. యోగాలో అంతర్లీనమైన వైద్యం ఉంది. యోగా రోగనిరోధక శక్తిని కలిగిస్తుంది. శారీరక మానసిక రుగ్మతలు తొలగిపోతున్న కొద్ది మనిషిలోని పరిపూర్ణ ఆరోగ్యవంతుడు బయటికి వస్తాడు. ఆత్మవిశ్వాసం పెరిగి, జీవనకాంక్ష అధికమై ప్రతి ఆలోచనలో, నిర్ణయంలో ఆశావాదం ప్రతిఫలిస్తుంది. అహాన్ని నియంత్రిస్తే "నేను"పోయి "మనం" అలవాటవుతుంది. అప్పుడే ఆనందం సొంతం అవుతుంది.

శ్వాస గతికి, మానసిక స్థితికి సంబంధం ఉందని వైద్యశాస్త్రం చెప్పిన ప్రకారం ప్రశాంతంగా ఉన్న మనిషికి శ్వాస నియంత్రణలో ఉంటుంది. కోపతాపాలు,ఈర్ష్య అసూయలు పెరిగే కొద్దీ శ్వాస పెరుగుతుంది. ఆయువు తగ్గుతుంది. అంతే సూత్రం. శ్వాసను ఆధీనంలో ఉంచేది ప్రాణాయామం.

పతంజలి అష్టాంగ యోగంలో ఎనిమిది మెట్లు.అవి మనోశక్తికి ఎనిమిది మార్గాలు. యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి.జీవితంలో నెగ్గుకు రావటానికి, మనోశక్తితో మహాశక్తిగా ఎదగటానికి ఇవే సూత్రాలు.

ఇవాళ కళాశాల, విశ్వవిద్యాలయాలు యోగాలో ఎన్నో కోర్సులను,డిగ్రీలను అందిస్తున్నాయి.ఇప్పుడిది ముఖ్యమైన,ఒక ప్రత్యేకమైన విద్య. యోగాతో అచ్చమైన స్వచ్ఛమైన శక్తిమాన్ గా యువత తయారైతే దేశం మరింత ప్రతిభాశక్తిమంత మౌతుంది. విశ్వజనీన యోగీంద్రులు వివేకానందులు ఆకాంక్షించిన ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన యువత లభించినట్లే.

## డా.బోయిడి సూరిబాబుకు వీసీ అభినందనలు

వరదలపై ముందస్తుగా సమాచారం తెలుసుకోవడంతో పాటు, వరదలు వచ్చిన తర్వాత లేదా నదుల్లో జరిగే ప్రమాదాల పైన రెస్క్యూ ఆపరేషన్ కు(Rescue Operation) సంబంధించిన పరిశోధనకు కేంద్ర ప్రభుత్వం పేటెంట్ హక్కును(Patent Right) మంజూరు చేసిందని వీసీ ఆచార్య కె.పద్మరాజు అన్నారు. దీనిలో భాగస్వామ్యమైన నన్నయ యూనివర్సిటీ అధ్యాపకులు డా. బోయిడి సూరిబాబును వీసీ అభినందించారు.దీనికి సంబంధించిన వివరాలను ఆయన తెలియజేస్తూ వరదల ముందస్తు సమాచారంతో పాటు వరదలు సంభవించినప్పుడు ఆస్తి ప్రాణ నష్ట నివారణపై చేసిన పరిశోధన "మల్టీ ఫంక్షనల్ కాస్ట్ ఎఫెక్టివ్ స్మార్ట్ పోల్ " అనే ప్రపోజల్ ను ఇంటలెక్చువల్ ప్రోపర్టీ రైట్స్ చైర్ పర్సన్ ప్రొఫెసర్ హనుమంత్ పురుషోత్తం ద్వారా కేంద్ర ప్రభుత్వం కు పేటెంట్ రైట్స్ కొరకు పంపించారని అన్నారు. ఈ


సూరిబాబును అభినందిస్తున్న వీసీ పద్మరాజు



ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించి పేటెంట్ హక్కును మంజూరు చెసిందని చెప్పారు. ఈ పరిశోధన బృందంలో డా.దువ్వూరు రాజేష్, ప్రొఫెసర్ పి. జగదీశ్వరరావు, డా.జి.నరసింహారావుతో పాటు నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సివిల్ విభాగ అధ్యాపకులు డా.బోయిడి సూరిబాబు ఉండడం హర్షనీయమన్నారు. ఇటువంటి ప్రజాప్రయోజనమైన పరిశోధనలు, పేటెంట్ హక్కులను సాధించడం ద్వారా పరిశోధనలలో నాణ్యత ప్రమాణాలు తెలుస్తాయన్నారు. ఆయా విభాగాలలో పని చేసే ఇతర అధ్యాపకులకు స్ఫూర్తిగా ఉంటుందని చెప్పారు. డా.బోయిడి సూరిబాబును రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డా.పి.వెంకటేశ్వరరావు, సివిల్ విభాగాధిపతి శ్రీవర్మ, అధ్యాపక బృందం అభినందనలు తెలియజేసారు.

## 27న డేటా ఎనలిటిక్స్‌పై నేషనల్ వర్క్‌షాప్

**15.06.23 (మీడియాసెల్)**

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా ప్రణాళిక బోర్డు ఇంటర్ - ఇన్స్టిట్యూషనల్ రీజినల్ క్లస్టర్ ఆఫ్ గోదావరి డిస్టిక్స్ సహకారంతో నన్నయ యూనివర్సిటీలో ఈ నెల 27వ తేదీన డేటా ఎనలిటిక్స్ నేషనల్ వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. గురువారం యూనివర్సిటీ వీసీ కార్యాలయంలో వీసీ ఆచార్య కె.పద్మరాజు నేషనల్ వర్క్ షాప్ బ్రోచర్ ను ఆవిష్కరించి వివరాలను తెలియజేసారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన యూనివర్సిటీ సెమినార్ హాల్ లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ డిపార్టమెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో నేషనల్ వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నామన్నారు. రిసోర్స్ పర్సన్స్ గా ఎన్.ఐ.టి. ఆంధ్రప్రదేశ్ సి.ఎస్.ఈ విభాగాధిపతి డా.కె.హిమబిందు, జె.ఎన్.టి.యు.కె. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్, ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎం.ఎస్.ఎన్. క్యాంపస్ కాకినాడ ప్రిన్సిపాల్ డా.ఎం.కమలకుమారి, నన్నయ యూనివర్సిటీ ఐ.క్యూ.ఎ.సి. డైరెక్టర్ డా.వి.పెర్సిస్ లు హాజరై డేటా ఎనలిటిక్స్ గురించి తెలియజేస్తారని అన్నారు. ఈ వర్క్ షాప్ కు కోఆర్డినేటర్ గా యూనివర్సిటీ హయర్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ బోర్డ్ ఆచార్య కె.రమణేశ్వరి, కన్వీనర్ గా ప్రిన్సిపాల్ డా.పి.వెంకటేశ్వరరావు, కోకన్వీనర్స్ గా ఎ.ఎం.శిరీష, డి.దాసు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ క్యాంపస్ లతో పాటు జె.ఎన్.టి.యు.కె, డా.వై.ఎస్.ఆర్.హార్టికల్చర్ యూనివర్సిటీ, ఎన్.ఐ.టి. ఆంధ్రప్రదేశ్ నుండి మరియు అనుబంధ కళాశాలల నుండి ఇంజనీరింగ్ అధ్యాపకులు హాజరై నేషనల్ వర్క్ షాప్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఆచార్య పి.సురేష్ వర్మ, డా.బి.కెజియారాణి, ఆచార్య కె.శ్రీరమేష్, ఆచార్య డి.జ్యోతిర్మయి, డా.పి.విజయనిర్మల, డా.ఎన్.ఉదయభాస్కర్, డా.కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


నేషనల్ సెమినార్ బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వీసీ ఆచార్య కె.పద్మరాజు

## 21న ఆచార్య ఎస్.టేకి మెమోరియల్ లెక్చర్

**16.06.23 (మీడియాసెల్)**

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా ప్రణాళిక బోర్డు ఇంటర్ - ఇన్స్టిట్యూషనల్ రీజినల్ క్లస్టర్ ఆఫ్ గోదావరి డిస్టిక్స్ సహకారంతో నన్నయ యూనివర్సిటీలో ఈ నెల 21వ తేదీన ప్రొ.ఎస్.టేకి మెమోరియల్ లెక్చర్ డిజైన్ థింకింగ్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. శుక్రవారం యూనివర్సిటీ వీసీ కార్యాలయంలో వీసీ ఆచార్య కె.పద్మరాజు దీనికి సంబంధించిన బ్రోచర్ ను ఆవిష్కరించి వివరాలను తెలియజేసారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్టమెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో ప్రొ.ఎస్. టేకి మెమోరియల్ లెక్చర్ ను నిర్వహిస్తున్నామన్నారు. రిసోర్స్ పర్సన్స్ గా ఐ.ఎం.ఈ. బెంగళూర్ రిసెర్చ్ డీన్ (Ex) ఆచార్య.ఎన్.ఎం.కె.భట్టా హాజరై డిజైన్ థింకింగ్ పై ఉపన్యసిస్తారని చెప్పారు. ఆచార్య ఎస్.టేకి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఆచార్య కె.రమణేశ్వరి, ఆచార్య పి సురేష్ వర్మ, డా.ఎన్.ఉదయభాస్కర్, డా.ఉమమహేశ్వరి, డిపార్టమెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ అధ్యాపకులు పాల్గొన్నారు.


బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వీసీ ఆచార్య కె.పద్మరాజు

# వీసీ పద్మరాజుకు "అనూరా" శుభాకాంక్షలు



వీసీ పద్మరాజుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న అనూరా బృందం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ రాజమహేంద్రవరం అలుమ్ని అసోసియేషన్ "అనూరా" బృందం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వీసీ ఆచార్య కె.పద్మరాజుకు శుభాకాంక్షలను తెలియజేసారు. యూనివర్సిటీ వీసీ కార్యాలయంలో వీసీ పద్మరాజును కలిసిన అనూరా విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం గోదావరి జిల్లాల్లోని విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పడిందని, ఉన్నత ఆలోచనలతో ఏర్పడిన విశ్వవిద్యాలయాన్ని ఉన్నత స్థానాలకు తీసుకువెళ్ళాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో అలుమ్ని పాత్ర ఎంతో కీలకమైనదని వివరించారు. నన్నయ విశ్వవిద్యాలయానికి అవసరమైన వనరులు, వసతులు సమకూర్చడంలో అలుమ్ని ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థులకు కెరియర్ గైడెన్స్, ఓరియంటేషన్ ప్రోగ్రామ్స్ నిర్వహించి మార్గదర్శకులుగా నిలవాలన్నారు. దీనిపై అనూరా సభ్యులు స్పందిస్తూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి అనూరా విశ్వవిద్యాలయ పూర్వవిద్యార్థుల సంఘం ఎప్పుడూ ముందుంటుందన్నారు. విశ్వవిద్యాలయాన్ని ప్రగతి పథంలో నడిపించడంలో వీసీ ఆచార్య పద్మరాజుకు పూర్తి సహాయ సహకరాలను అందజేస్తామన్నారు. విశ్వవిద్యాలయంలోని ఆయా విభాగాలలో అలుమ్ని అసోసియేషన్స్ ప్రారంభించి సదస్సులు నిర్వహించామని వీసీ కి తెలియజేసారు. భవిష్యత్ లో అనూరా ఆధ్వర్యంలో మరన్ని కార్యక్రమాలను, అభివృద్ధి పనులను చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, అనూరా ప్రెసిడెంట్ గాదె కిషోర్, సెక్రటరీ సుంకర నాగేంద్రకిషోర్, వైస్ ప్రెసిడెంట్ డా.ఎం.కమలకుమారి, డైరెక్టర్స్ ఆచార్య డి.జ్యోతిర్మయి, పి.ఆర్.వో. ఆనంద్, ట్రెజరర్ డా.ఎం.శ్రీరామరాజు తదితరులు పాల్గొన్నారు.


ADIKAVI NANNAYA UNIVERSITY
Accredited by NAAC with 'B+' Grade




The biggest state University with 6 constituent colleges offering UG/PG/ Diploma and Research programs. Having 390 affiliated colleges and 9 research centers spread over six districts of the state.

The Following Courses are offered in Adikavi Nannaya University Campuses in Rajamahendravaram, Kakinada and, Tadepalligudem for the Academic Year 2023-24.

**AKNU CAMPUS, RAJAMAHENDRAVARAM — COURSES OFFERED**

M.Sc. Analytical Chemistry, M.Sc. Applied Mathematics, M.Sc. Aquaculture, M.Sc. Biochemistry, M.Sc. Biotechnology, M.Sc. Botany, M.Sc. Geology (Petroleum Exploration), M.Sc. Geophysics, M.Sc. Mathematics, M.Sc. Organic Chemistry, M.Sc. Physics, M.Sc. Psychology, M.Sc. Zoology

M.Com, M.A. Economics, M.A. Econometrics, M.A. English, M.A. Political Science, M.A. Social Work, M.A. Telugu, MBA, MBA (Tourism and Hospitality), B.Ed., M.P. Ed., MCA, M.Tech. CSE, B.Tech. CSE, ECE, Civil, Mechanical, EIE

★ Ph.D. (Full-time/Part-time) : Through AP RCET/UGC, CSIR & other fellowships / EMR
★ Diploma Courses : PG Diploma in Child and Adolescent Guidance and Counseling (1 yr PT)
★ Diploma in Kuchipudi (1yr PT)

**AKNU M.S.N CAMPUS KAKINADA**

M.Sc. Mathematics, M.A English, M.A. Economics, M.A. Political Science, M.A. Public Administration, MBA, MCA

**AKNU CAMPUS TADEPALLIGUDEM**

M.Sc. Analytical Chemistry, M.Sc. Organic Chemistry, M.Sc. Physics, MBA, B. Pharmacy

| Admissions Through State Level CETs Only | |
|---|---|
| AP PGCET | M.SC, M.A. & M.P .Ed. |
| AP ICET | MCA, MBA, MBA (Tourism & Hospitality) |
| AP PGECET | M. Tech. CSE |
| AP EAPCET | B. Tech. CSE, ECE, EIE Civil, Mechanical, B. Pharmacy |
| AP EDCET | B. Ed |

Note:
★ Fee Reimbursement Facility Available for CET Candidates through GO.Ms.No.77, dated: 25-12-2020
★ The Candidates who are admitted under Self-Supporting (SS) / Payment (PA)/ Special (SC) Category are not eligible for Government Schemes such as Jagananna Vidya Deevena, and Jagananna Vasathi Deevena etc.

Glimpses of Adikavi Nannaya University
1. University is now spread over in three sprawling campuses located in Rajamahendravaram , Kakinada & Tadepalligudem
2. Well qualified faculty
3. Good laboratories with advanced equipment
4. Campus placements
5. Hostel facility available for men / women in Rajamahendravaram , Kakinada & only for women in Tadepalligudem campus
6. Good library facility with both online & offline resources

if any quries Contact : ✆ 7093008477 or send email to director.doa@aknu.edu.in

DIRECTOR
DIRECTORATE OF ADMISSIONS




## పర్యావరణ దినోత్సవ వేడుకల్లో వీసీ

ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం జరిగింది. పర్యావరణ పరిరక్షణకై భారీ ర్యాలీని నిర్వహించిన అనంతరం ఆనం కళా కేంద్రంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వీసీ ఆచార్య కె. పద్మరాజు పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, పర్యావరణహితంగా జీవించాలని ఉపన్యసించారు. పర్యావరణం పై వీసీ ఉపన్యాసం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అధికారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# క్యాంపస్ ఇంటర్వ్యూలో ఫార్మసీ విద్యార్థులు ఎంపిక







ఎంపికైన అభ్యర్థులు

ఆదికవి నన్నయ యూనివర్శిటీ తాడేపల్లిగూడెం క్యాంపస్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మసీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు ప్రథమ బ్యాచ్ వాసవి ఫార్మసీ కళాశాల నిర్వహించిన క్లినికల్ ట్రయల్స్ మరియు హెల్త్ కేర్ సొల్యూషన్స్ ఆధారంగా ప్రముఖ కంపెనీ అయిన ఎపిసోర్స్ అనే సంస్థ క్యాంపస్ ప్లేస్మెంట్లో పాల్గొన్నారు.ఐదుగురు సభ్యుల భాగస్వామ్యంలో ముగ్గురు సభ్యులు మంచి ప్యాకేజీతో క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎంపికయ్యారు. మూడు రౌండ్లతో నిర్వహించిన ఇంటర్వ్యూలో విద్యార్థులు ఇంటర్వ్యూను సవాలుగా ఎదుర్కొని ఎంపికయ్యారు. విద్యార్థులు తమ విజయంతో సంతోషాన్ని వ్యక్తపరుస్తు వారిని ప్రోత్సహించినందుకు అధ్యాపకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా క్యాంపస్ ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. శ్రీరమేష్ ఎంపికైన విద్యార్థులను అభినందించి సాధ్యమయినంత త్వరలో తాడేపల్లిగూడెం క్యాంపస్లో క్యాంపస్ ఇంటర్వ్యూ నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మసీ కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ హీరా బట్టు మరియు అధ్యాపకులు శ్రీ కె. నిత్యానందన్ రెడ్డి, శ్రీమతి ఎస్. లిఖిత మరియు శ్రీమతి పి. అరుణ విద్యార్థులను అభినందించారు. డిపార్ట్మెంట్ కి సహకారం అందించినందుకు గౌరవ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పద్మరాజుకు ధన్యవాదాలు తెలిపారు.

## మంచిమాట

ఏకాగ్రత పెంపొందే కొద్దీ ఎక్కువ విజ్ఞానాన్ని ఆర్జించవచ్చు. ఎందుకంటే ఏకాగ్రతే జ్ఞాన సముపార్జనకు ఏకైక మార్గం!

The more the power of concentration,the more knowledge is acquired, because concentration is the one and only one method of acquiring knowledge.



– స్వామి వివేకానంద

# ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజుకి శుభాకాంక్షలు అందిస్తూ కలసిన ప్రముఖులు



ఆచార్య ఎస్ వి ఎల్ నరసింహం, జేఎన్టీయూ హైదరాబాద్



షేక్ సులేమాన్, రిటైర్డ్ ప్రొఫెసర్ ఆంధ్ర యూనివర్సిటీ



డా. జె. త్రివిక్రమ్, ఆడియాలజిస్ట్



డా. మెర్సీ, ప్రిన్సిపాల్ సెయింట్ థెరిస్సా



వి.జనార్ధన్ రావు, ఛైర్మన్ - ప్రకాశం కళాశాల



జి. చిన సత్యనారాయణ, బీజేపీ రాష్ట్ర నిర్మాణ కమిటీ సభ్యుడు



డా. సుంకర వెంకటేశ్వరరావు, డా.వై.శ్రీనివాస్

# ప్రపంచ సంగీత దినోత్సవం

సంగీతం అనేది మన సృష్టిలో ఒక భాగం. మనిషిని,మూగజీవాలని కదిలించే శక్తి ఈ సంగీతానికి ఉంది.మనకు ఆనందాన్ని, ఆహ్లాదాన్ని కలిగించే మహత్తరశక్తి సంగీతం. "శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గానరసం ఫణి:" అన్నారు పెద్దలు.సంగీతానికి పండితులు,పామరులు,పేద ధనిక అనే బేధం లేదు. అందుకే సంగీతానికి ఒక రోజు ఉండాలని జూన్ 21న "ప్రపంచ సంగీత దినోత్సవం" గా జరుపుకుంటున్నాం. మొదటిసారిగా 1982లో ఫ్రాన్స్ లో జూన్ 21న 'ఫతేదేలా' అనే పేరుతో ఒక సంగీత కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది.ఇది విజయవంతం కావడంతో ప్రపంచ దేశాలకు వ్యాపించింది.దీంతో ఫ్రాన్స్ కల్చరల్ మినిస్టర్ అయిన జాక్ లాంగ్ ఆరోజు జూన్ 21న "ప్రపంచ సంగీత దినోత్సవంగా" జరుపుకోవాలని ప్రకటించారు. రోజంతా పనిచేసి అలసట కలిగేవారికి సంగీతం ఊరట ఇస్తుంది.సంగీతానికి కులం, మతం,భాష,ప్రాంత భేదాలు ఉండవు. మనదేశంలో కూడా పురాతన కాలం నుండి సంగీతానికి ఎంతో ఆదరణ ఉంది.త్యాగరాజస్వామి పంచరత్న కీర్తనలు, అన్నమయ్య జాజిరి పాటలు,రామదాసు భజన సంకీర్తనలు, కబీర్దాస్ రామ్ చరిత్ మానస్, ముత్తుస్వామి నవవర్ణ కీర్తనలు,మంగళంపల్లి ఆధునిక సంగీత కీర్తనలు, ఎంఎస్ సుబ్బలక్ష్మి కర్ణాటక సంగీతం మన దేశానికి అంతర్జాతీయ కీర్తిని సాధించిపెట్టాయి.దీంతో ప్రపంచ సంగీతానికి భారతదేశం మార్గదర్శకంగా నిలిచింది. రాగం,తానం, పల్లవి ఈ మూడు సంగీత సరస్వతికి ప్రణాధారాలు. సంగీతములో 'సరిగమపదని అనే ఏడు స్వరాలే సప్త స్వరాలై ప్రపంచ సంగీతానికి మూలాధారంగా నిలిచాయి.అక్కడి నుంచే అనేక రాగాలు పుట్టాయి. సంగీతానికి రాళ్లు కూడా కరుగుతాయని ఒక నానుడి.కష్టాల్లో,బాధల్లో ఉన్నవారికి,అనారోగ్యంలో బాధపడేవారికి సంగీతం ఒక వరం.ఇది వారికి మానసిక ప్రశాంతతను ఇస్తుంది. సంగీతానికి ఎల్లలు లేవు. పిల్లలకు చదువులో సృజనాత్మకత పెరగాలంటే వారికి సంగీతాన్ని నేర్పించాలి. దీనివలన పిల్లలు కూడా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారు. సంగీతం అనేది మెదడులో డొపమైన్ అనే హార్మోన్ స్థాయిని పెంచుతుంది. దీనివలన ఆందోళన,డిప్రెషన్ వంటివి దూరం అవుతాయి. మ్యూజిక్ థెరపీ వలన మతి మరుపు సమస్య దూరం అవుతుంది.నొప్పి, ఆందోళనలను తగ్గించడంలో సంగీతం ఒక మెడిసిన్ లా ఉపయోగపడుతుంది.ఇలా ప్రతిఒక్కరి హృదయాల్లో చెరగని ముద్ర వేసిన సంగీత కళామతల్లికి జేజేలు అర్పించుకుంటూ అందరికీ సంగీత దినోత్సవ శుభాకాంక్షలు.

– బి.సుశాంత్ కుమార్ ANUR ALUMNI




ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in